క్లుప్తంగా

పనులు వేగవంతం చేయండి



పనులు పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో శ్రీరామమూర్తి

గొలుగొండ: జిల్లా పరిషత్ నిధులతో నిర్మిస్తున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో పి. శ్రీరామమూర్తి ఆదేశించారు. ఆయన మంగళవారం జిల్లడిపూడి, చీడిగుమ్మల–2, కొత్త ఎల్లవరం పరిధిలో పనులను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో డేవిడ్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి ఉపాధ్యాయిని వితరణ



సామగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయిని వెంకట పద్మజ

మాడుగుల రూరల్: కె.జె.పురం జెడ్పీ పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయిని పారుపల్లి వెంకట సత్య పద్మజ తన జన్మదినం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అప్పలరాజుపురం వృద్ధాశ్రమంలో వృద్ధులకు టూత్ బ్రష్‌లు, పేస్టులు మంగళవారం ఆమె అందజేశారు. వీటితోపాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకురాలు యళ్ల లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

నేత్ర శస్త్రచికిత్సలకు 36 మంది ఎంపిక



కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు: కంటి సంబంధిత సమస్యలున్నవారు త్వరితగతిన వైద్యం పొందాలని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఎంపీపీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక శివాలయం వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్‌కు చెందిన నేతర వైద్యులు 74 మందిని పరీక్షించారు. 36 మందికి ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయనున్నట్లు క్యాంప్ కోఆర్డినేటర్ అశ్వనీకుమార్ తెలిపారు. ఆప్తాలమిక్ వైద్య సిబ్బంది హరిచందన, శ్రీకాంత్ శ్రీను, బుజ్జి పాల్గొన్నారు.

మండల మహిళా సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులు

రావికమతం: మండల మహిళ సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఏపీఎం తిలక్ ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో సమాఖ్య 19వ వార్షిక సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షురాలిగా కేశంశెట్టి విశాలాక్షి, ఉపాధ్యక్షురాలిగా పులకండం అరుణ, కార్యదర్శిగా కోనేటి హైమావతి, సహాయ కార్యదర్శిగా కరణం దేవి, కోశాధికారిగా గుమ్మాల వెంకటలక్ష్మిలను ఎన్నుకున్నారు. మండల సమాఖ్య ప్రగతి నివేదిక, వసూళ్లు, చెల్లింపులు, ఆదాయ వ్యయాలు వివరించారు. 2023–24 ఆర్థిక సంవత్సరంలో చేయబోవు పనుల వివరాలను వివరించారు. సీసీలు కృష్ణ, దేముడుబాబు, శంకర్రావు, సత్యనారాయణ, కృష్ణవేణి పాల్గొన్నారు.

నూతన పింఛన్ల పంపిణీ

దేవరాపల్లి: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక చొరవతో ఎం. అలమండకు 12 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని సర్పంచ్, గవర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాడి జగన్ తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో మంగళవారం ఆయన మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి, వీఆర్వో పోతల శంకరరావులతో కలిసి లబ్ధిదారులకు నూతన పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 17 మంది మహిళలకు నూతనంగా వైఎస్సార్ చేయూత మంజూరైందన్నారు.

గురువులకు ఘన సన్మానం



కలెక్టర్ రవిపట్టాన్‌శెట్టి, ఎంపీ సత్యవతిల నుంచి అవార్డులు అందుకుంటున్న ఉపాధ్యాయులు జగన్‌మోహన్, దారకొండ, ఈశ్వరరావు, సూర్యారావు, దేవి, నాగజ్యోతి, ప్రభాకరరావు, ఎ.ఎస్.వి.ప్రసాద్, ఈశ్వరప్రసాద్

ఉపాధ్యాయులే మార్గదర్శకులు.. సమాజ నిర్మాణకర్తలు.. ఎంతోమందికి అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన భవిష్యత్తు నిర్మాతలు.. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వీరి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాలతో ఘనంగా సత్కరించింది.

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉపాధ్యాయ వేషధారణలో విద్యార్థుల సందడి

నర్సీపట్నం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, కర్రి రాంగోపాల్‌ల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు అప్పటి గురువులైన ఎ.వి.ఎన్.శాస్త్రి దంపతులను ఘనంగా సన్మానించి గురు భక్తిని చాటుకున్నారు. ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం, ఎంఈవో సిహెచ్, తలుపులు, ఉపాధ్యాయిని మాధురిలను లయన్స్‌క్లబ్ ప్రతినిధులు సిహెచ్.సన్యాసిపాత్రుడు, వికాస్ సతీష్, చందు సన్మానించారు. పెదబొడ్డేపల్లి జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులను కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, స్కూల్ కమిటీ చైర్మన్ బేతిరెడ్డి విజయ్‌కుమార్ సన్మానించారు. బి.ఆర్.గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో గురు పూజోత్సవాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులు అల్లు అప్పారావు, అప్పన్న రాంబాబు, దాసరి దైవప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. చిన్నారావు, రమేష్‌లను విద్యార్థులు సన్మానించారు. ఉపాధ్యాయల సేవలను ప్రిన్సిపాల్ సురేష్ కొనియాడారు. బలిఘట్టం పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి నివాళులర్పించారు.

మాడుగుల రూరల్: జిల్లా ఉత్తమ స్కూలు అసిస్టెంట్ (ఇంగ్లిషు)గా కె.జె.పురం జెడ్పీ హైస్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు సూర్రెడ్డి జగన్‌మోహన్‌కు అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎంపీ సత్యవతి అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు. ఎం. కోడూరు జెడ్పీ హైస్కూలులో ఉపాధ్యాయులు హెచ్ఎం రాపర్తి కనకారావు, ఉపాధ్యాయులను, సీఆర్పీ హరికృష్ణలను పాఠశాల కమిటీ చైర్మన్ కోన అన్నపూర్ణ సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కోన అప్పలనాయుడు, గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు పాల్గొన్నారు.

రావికమతం: మండలంలోని మరుపాక మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు యాదల దారకొండ, కొత్తకోట మెయిన్ స్కూల్ ఉపాధ్యాయుడు అంబటి ఈశ్వరరావు అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎంపీ సత్యవతిల నుంచి జిల్లా ఉత్తమ అవార్డులను స్వీకరించారు. ఉపాధ్యాయులు కె.శ్రీనివాసరావు (మట్టవానిపాలెం), జి.వాసు(వమ్మవరం), ఎం.ప్రశాదరావు (గుడ్డిప), కె.జె.ఎం లక్ష్మి (చినపాచిల), ఆర్.గంగాభవానీ(కొట్నాబిల్లి), సిహెచ్.స్వామినాయుడు(కానాడ), భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయుడు జగన్నాథనాయుడులను మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో స్థానిక ఎమ్మార్సీలో ఎంఈవో సిహెచ్ తలుపులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హరిప్రసాద్(ఏపీటీఎఫ్), నాగేశ్వరరావు (యూటీఎఫ్), వీరప్రకాష్ (పీఆర్టీయూ) ఘనంగా సన్మానించారు.

చీడికాడ: మంచాల మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి విజయవాడలో రాష్ట్ర స్థాయి అవార్డు స్వీకరించారు. అనకాపల్లిలో కలెక్టరు రవి పట్టాన్‌శెట్టి నుంచి చీడికాడ ఎంపీపీ పాఠశాల ఎస్జీటీ ఆర్. గణపతి జిల్లా స్థాయి అవార్డు అందుకున్నారు. వీరిని ఎంఈవోలు కొర్రా బొంజుబాబు, బత్తి రమణ అభినందించారు.

అధ్యాపకుల పట్ల అణకువతో ఉన్నతంగా ఎదగాలి

చోడవరం రూరల్: విద్యార్జనపై ఆసక్తి, అధ్యాపకుల పట్ల అణకువ కలిగి విద్యార్థులు సమున్నత స్థానాలకు ఎదగాలని ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ సేవా పథకం మూడు యూనిట్ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులందరికీ విద్యార్థులు పుష్పగుచ్ఛాలు, పండ్లను అందచేసి తమ గురుభక్తిని చాటుకున్నారు. సీనియర్ ఉపన్యాసకులు ఆంగ్ల విభాగాధిపతి జి.సత్యనారాయణను విద్యార్థులు, అధ్యాపకులు సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వి.రత్నభారతి, జె.మంగమ్మ, ఐ.వి.వి.సత్యవతి, వెంకటేష్, జ్యోతి, డి.మాల్యాద్రి పాల్గొన్నారు.

గురువుకు పూర్వ విద్యార్థుల సన్మానం

మాడుగుల: తాటిపర్తి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు శ్రీకాకుళం వెంకట లక్ష్మీనారాయణను పూర్వ విద్యార్థులు దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆనాటి విద్యా బోధన గుర్తు చేసుకుని ఆనందించారు. 20 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరాపల్లి: భావి భారత పౌరులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. స్థానిక ద్రోణంరాజు కల్యాణ మండపంలో ఎంఈవో–1, 2 బి. పడాల్‌దాస్, వి. ఉషారాణిల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మండల స్థాయిలో ఏడుగురు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. పురస్కారాలను అందుకున్న వారిలో వి. అప్పలసూరి(రైవాడ), పి. శ్రీనివాస నాయుడు(దేవరాపల్లి), ఎ.కె.ఎస్. నాముడు(దేవరాపల్లి), బి.వి. సాగర్ (దేవరాపల్లి), సిహెచ్. వరలక్ష్మి(తిమిరాం), వి. సుభద్రదేవి (తామరబ్బ), రజియా(అచ్చియ్యపాలెం) ఉన్నారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవరాపల్లి మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు. ఎన్.జి. నగరం ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయుడు సిహెచ్. సూర్యారావు, బేతపూడి తెలుగు ఉపాధ్యాయిని ఎస్.బి.టి.ఎస్. దేవి అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి నుంచి స్వీకరించారు.

కె.కోటపాడు: సమాజంలో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు స్ఫూర్తిదాయకులని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈవో 1,2 సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్‌లతో కలిసి సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండలంలో 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు సూర్రెడ్డి శ్రీనివాసరావు, పోతల నాయుడుబాబు, రాజాపంతుల సురేష్, వీరాంజనేయులు పాల్గొన్నారు. అయ్యన్న విద్యా సంస్థల్లో సర్వేపల్లి విగ్రహానికి రిటైర్డ్ వైస్ చాన్సిలర్ ముర్రు ముత్యాలనాయుడు, విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిమ్ నివాళులర్పించారు. కొరువాడ హైస్కూల్‌లో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది.

స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయుడు కె.ఈశ్వరరావు అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, ఎంపీ బి.వి.సత్యవతి, డీఈవో వెంకటలక్ష్మమ్మ నుంచి జిల్లా ఉత్తమ అవార్డు స్వీకరించారు.

మాకవరపాలెం: మండలంలో టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేజీబీవీతోపాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్సీ భవనం వద్ద సర్వేపల్లి విగ్రహానికి పీఆర్టీయూ నేతలు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంఈవోలు లక్ష్మి, మూర్తి పాల్గొన్నారు.

అవంతిలో..

అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ మెకానికల్ ప్రొఫెసర్ మధుసూదన్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు సర్వేపల్లికి ఘన నివాళులర్పించారు. ఉత్తమ అధ్యాపకులకు నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: మండలంలో అన్ని విద్యా సంస్థల్లో మంగళవారం గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఉపాధ్యాయులు, నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠాలు బోధించి సందడిగా గడిపారు.

రోలుగుంట: గురు పూజోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను మండలం నుంచి నలుగురు ఉపాధ్యాయులు స్వీకరించారు. రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని పి.వి.ఎం. నాగజ్యోతి, ఎన్.కొత్తూరు ఎంపీపీ పాఠశాల నుంచి ఎస్.వి.ప్రభాకరరావు, శరభవరం పాఠశాల హెచ్ఎం ఎ.వి.ఎస్ ప్రసాద్, కొండపాలెం ఎంపీపీ పాఠశాల హెచ్ఎం కె.ఈశ్వరప్రసాద్ అనకాపల్లిలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి నుంచి పురస్కారాలు స్వీకరించారు. తమ గ్రామాలకు గుర్తింపు తీసుకొచ్చిన ఉపాధ్యాయులకు ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ, పోతల రాజశేఖర్, వైస్ ఎంపీపీ దోసపత్ని వరలక్ష్మి, బంటు సూర్య సన్యాసిదేముళ్లు తదితరుల అభినందించారు.

నాతవరం: సమాజంలో తల్లిదండ్రులు తర్వాత ఉపాధ్యాయులకే అత్యంత గౌరవం ఉంటుందని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, జెడ్పీటీసీ కాపారపు అప్పలనర్స తెలిపారు. స్థానిక కల్యాణ మండపంలో గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలో 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో హనుమంతరావు, ఎంఈవోలు తాడి అమృత్‌కుమార్, కామిరెడ్డి వరహాలబాబు, పామాయిల్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు పైల పోతురాజు, తాండవ ప్రాజెక్టు మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ పాల్గొన్నారు.



పూర్వ గురువులను సన్మానిస్తున్న సన్యాసిపాత్రుడు, పూర్వ విద్యార్థుల బృందం



ఎంఈవో తలుపులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్యాసిపాత్రుడు, చందు



పెదబొడ్డేపల్లి జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం



సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నమస్కరిస్తున్న మాజీ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి



రావికమతం: మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



చోడవరం రూరల్: డాక్టర్ సర్వేపల్లికి ఘన నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్



మాడుగుల రూరల్: ఎం. కోడూరు హైస్కూలులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



నాతవరం: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు



మాడుగుల: తాటిపర్తి పాఠశాలలో ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు



దేవరాపల్లి: ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ సత్యం



కె.కోటపాడు హైస్కూల్‌లో ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందిస్తున్న జెడ్పీటీసీ అనురాధ



మాకవరపాలెం కేజీబీవీలో సర్వేపల్లికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు



బుచ్చెయ్యపేట: వడ్డాది పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు

చోడవరం పట్టణ సమస్యల పరిష్కారానికి చర్యలు

వార్డుల్లో పర్యటించిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం: పట్టణంలో సమస్యల పరిష్కారానికి వార్డుల వారీగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. వార్డుల పర్యటనల్లో భాగంగా ఒకటో వార్డులో మంగళవారం ఆయన చందకవీధి, చినబజార్ వీధుల్లో పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎంపీపీ స్కూల్‌కు ప్రహరీ నిర్మాణం, ప్రధాన డ్రెయిన్లు, అనుబంధ కాలువల మీద పలకలు వేయాలని, అసంపూర్తిగా ఉండిపోయిన కమ్యూనిటీ హాలును నిర్మించాలని కోరారు. వీటిపై ఆయన స్పందించి ఈ సమస్యల పరిష్కారానికి రూ. 10 లక్షలతో త్వరలోనే పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ పథకాలు అమలు తీరుపై ప్రజలకు వలంటీర్లు తెలియజేయాలని ఆదేశించారు. సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీను, ఉప సర్పంచ్ పుల్లేటి వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షురాలు బొగ్గు శ్యామల, పట్టణాధ్యక్షుడు దేవరపల్లి సత్య, ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, యూత్ పట్టణాధ్యక్షుడు గూనూరు రాజు, ఎంపీటీసీ గూనూరు కరుణకుమారి, వార్డు మెంబరు మట్టా ఈశ్వరమ్మ, న్యాయవాది గోవింద్, వారాధి నరేంద్ర పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల సేవలు అభినందనీయం

రోలుగుంట: మాతాశిశు మరణాల నియంత్రణలో ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో మండల స్థాయి ఆశా కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోసింగి, పీత్రుగెడ్డ, పెదగెడ్డ వంటి గిరిజన గ్రామాల్లో గర్భిణుల సమస్యలు తన దృష్టికి వచ్చాయన్నారు. వారికి పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. మండల స్థాయిలో మాతాశిశు మరణాల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రోలుగుంట, బుచ్చింపేట పీహెచ్‌సీల వైద్యులు ధనలక్ష్మి, సునీత తెలిపారు.

రోడ్డు విస్తరణను అడ్డుకున్న టీడీపీ నేతలు



చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, కమిషనర్ కనకారావుతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నర్సీపట్నం: మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా శ్రీస్వామి అయ్యప్ప దేవాలయం ఆర్చి భాగాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. సమయం ఇస్తే తామే తొలగిస్తామని టీపీవో వెంకటేశ్వరరావును కోరారు. ఇప్పటికే రెండు నెలల సమయం ఇచ్చామని, ఇంకా ఇవ్వడం కుదరదని టీపీవో స్పష్టం చేశారు. తొలగింపు ప్రక్రియ నిలుపుదల చేసి టీడీపీ కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, కొంత మంది టీడీపీ నాయకులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కమిషనర్ కనకారావులను కలిసారు. రోడ్డు విస్తరణ అంశం కోర్టులో ఉన్నందున ఆలయం తొలగింపు నిలుపుదల చేయాలని కోరారు. ప్రస్తుతం ఆలయ ప్రాంతం నుంచి 800 మీటర్ల వరకు ఎలాంటి అభ్యంతరాలు లేవని కమిషనర్ స్పష్టం చేశారు. చైర్‌పర్సన్ కల్పించుకుని రెండు నెలలు సమయం ఇచ్చినప్పటికీ ఇంకా సమయం అడగటం సరికాదన్నారు. 24 గంటలు సమయం ఇస్తున్నామని, ఆర్చి భాగాన్ని తొలగించి సహకరించాలని కోరారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత

రావికమతం: విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మేడివాడకు చెందిన కొట్యాడ లక్ష్మికి వలంటీర్ ఆశరి మణికంఠ పింఛన్ సొమ్ము మంగళవారం అందించాడు. కేజీహెచ్‌లో లక్ష్మి బ్రెయిన్‌కు శస్త్రచికిత్స చేయడంతో కొన్ని రోజులుగా అక్కడే చికిత్స పొందుతోంది. ఈ సమాచారం తెలుసుకున్న వలంటీర్ అక్కడకు వెళ్లి పింఛన్ అందించడంతో ఆనందం వ్యక్తం చేసింది.

ఓటరు జాబితాలో పొరపాట్లు సరిచేయాలి

నర్సీపట్నం: నాయకులను సమన్వయం చేసుకుని ఓటరు జాబితాలోని పొరపాట్లను సరి చేయాలని ఆర్డీవో హెచ్.వి.జయరాం తెలిపారు. ఓటరు జాబితా సవరణపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో తన కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఓటర్ల సౌలభ్యం కొన్ని బూత్‌లను మార్పు చేయాలని పార్టీల నాయకులు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచనలు, సలహాలను స్వీకరించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తహసీల్దార్లు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.

దేవరాపల్లి: గతంలో తొలగించిన ఓట్లను మరో మారు క్షేత్రస్థాయిలో పర్యటించి రీవెరిఫికేషన్ చేయాలని మాడుగుల నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్‌వో) ఎస్‌డి. అనిత సూచించారు. తహసీల్దార్ ఎం. లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో ఇంటింటా ఓటరు సర్వేలో భాగంగా మరణించిన, స్థానికంగా నివాసం ఉండని తదితర అంశాల ప్రాతిపదికన తొలగించిన ఓట్లను మరో మారు అత్యంత పారదర్శకంగా పర్యవేక్షించాలని సూచించారు. ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ ఎస్. సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థులు

మాకవరపాలెం: తూటిపాల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేశారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ఉట్టిని కొట్టేందుకు ఉత్సాహంగా పోటీపడ్డారు. కృష్ణాష్టమి విశిష్టతను పాఠశాల హెచ్ఎం రాము ఈ సందర్భంగా వివరించారు.